నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం నవంబర్ 25 న సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకూ కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాల్లో నిర్వహిస్తామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ సోమవారం ఉదయం 9.30 గంటలకు ఆయా మండలాల్లో తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

వణుకుతున్న జిల్లా

- క్రమంగా పెరుగుతున్న చలి తీవ్రత
- పొగ మంచుతోనూ అవస్థలు
- ఉన్నిదుస్తులకు పెరిగిన డిమాండ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

చలిపులి పంజాకు జిల్లా వణుకుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలతో క్రమంగా పడిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. చలికి తోడు శీతలగాలులు తీవ్రత ఎక్కువైంది. వారం రోజుల్లో రాత్రి ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా 4 నుంచి 6 డిగ్రీల వరకూ పడిపోయాయి. ఫలితంగా చలితో జిల్లా వణుకుతోంది.

రోజు రోజుకూ తీవ్రత పెరగడంతో ప్రజలు వణికిపోతున్నారు. వారం రోజుల క్రితం జిల్లాలో సరాసరి పగటి ఉష్ణోగ్రత 30 డిగ్రీలుగా నమోదు కాగా రాత్రి ఉష్ణోగ్రతలు 21 డిగ్రీలకు పడిపోయాయి. గత మూడు రోజుల నుంచి రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీలలోపు నమోదయ్యాయి. 15 రోజుల క్రితం కనిష్ట ఉష్ణోగ్రతలు 25 డిగ్రీల వరకు ఉండగా వారం రోజుల్లో గణనీయంగా పడిపోయాయి. మరో వైపు ఉదయం వేళల్లో పొగ మంచు ఉదయం 10 గంటలవరకూ కమ్మేస్తోంది. దీంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం వేళల్లో చలిగాలులు తీవ్రత ఎక్కువయ్యింది. చలితో పాటు శీతలగాలులు వీస్తుండటంతో చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఉబ్బసం, జలుబు, తదితర శ్వాసకోశ వ్యాధులు ఉన్నవారు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. చలిగాలులు వీస్తాయని, రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతాయని వాతావరణశాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. కోనసీమ ప్రాంతంలో సఖినేటిపల్లి, అంతర్వేది, మలికిపురం మండలాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. కాకినాడ జిల్లా రౌతులపూడి, కోటనందూరు, యు.కొత్తపల్లి, తొండంగి మండలాల్లో ఉదయం 11 గంటలైనా చలి తీవ్రత తగ్గట్లేదు. సముద్ర తీర ప్రాంతాలను పొగమంచు కప్పేస్తుంది.

కోనసీమలో కప్పేసిన పొగ మంచు

వారం రోజులు నమోదైన ఉష్ణోగ్రతలు		
తేదీ	గరిష్టం	కనిష్టం
24.11.24	32.2	21.2
23.11.24	32.1	20.0
22.11.24	31.0	21.0
21.11.24	31.5	23.1
20.11.24	32.7	23.2
19.11.24	32.4	24.8
18.11.24	34.1	25.2

ఉష్ణోగ్రతలు డిగ్రీల్లో

రాజమహేంద్రవరంలో ఉన్ని దుస్తుల దుకాణం

పిఠాపురంలో చలిమంట వద్ద చిన్నారులు

వృద్ధులు, చిన్నారులపై తీవ్ర ప్రభావం

చలి తీవ్రత వృద్ధులు, చిన్నారులపై ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. చలి నుంచి కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. స్వెటర్లు, ఊలు టోపీలు, రగ్గులు, జర్కిన్లు వంటివి ధరించాలని చెబుతున్నారు. చర్మ పొడిబారి చర్మ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, దీని నుంచి కొబ్బరి నూనెను రాసుకోవాలని సూచిస్తున్నారు. లేదా మార్కెట్లో లభించే లోషన్లను నాణ్యతగలవి రాసుకోవాలన్నారు. అయినప్పటికీ చర్మ వ్యాధులు తగ్గకపోతే డాక్టర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు. చలి తీవ్రత పెరిగితే న్యూమోనియా వంటివి వస్తాయన్నారు. దగ్గు, రొంపలతో శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు వస్తాయన్నారు. ఆవిరి పట్టుకుంటే కొంత ఉపశమనం పొందే అవకాశం ఉందన్నారు. చలిలో చిన్నారులు, వృద్ధులు తిరగకుండా చూసుకోవాలన్నారు.

ఉన్ని దుస్తులకు పెరిగిన డిమాండ్

చలి తీవ్రత పెరుగుతుండటంతో ఉన్ని దుస్తులకు డిమాండ్ పెరిగింది. ఇప్పటికే జిల్లాలో పలుచోట్ల ఉన్ని దుకాణాలు వెలిశాయి. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన చిరువ్యాపారులు ఇక్కడ తాత్కాలిక షాపులను ఏర్పాటు చేసుకుని ఉన్ని దుస్తులను విక్రయిస్తున్నారు. చలి తీవ్రత పెరగడంతో కొనుగోళ్లు పెరిగాయని వారు చెబుతున్నారు. రూ.200 నుంచి రూ.4వేల వరకూ విలువ చేసే ఉన్ని దుస్తులు వీరి వద్ద అందుబాటులో ఉన్నాయి. స్వెటర్లు, గ్లౌజులు, మంకీ క్యాప్‌లు, రగ్గులు, బెడ్‌షీట్లు, జర్కిన్లు ఇలా పలురకాల దుస్తులు అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకూ అందుబాటులో ఉన్నాయి. అందుబాటు ధరల్లో దొరకడంతో సామాన్యులు ఎక్కువగా వీటివైపు మొగ్గుచూపుతున్నారు. ఇదిలా ఉండగా పల్లెల్లో ప్రజలు మంటలు వేసుకుని చలి నుంచి ఉపశమనం పొందుతున్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మోర్త రాజశేఖర్

108 ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

నవంబర్ 26 నుండి 108 ఉద్యోగులు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మెను డిమాండ్లు పరిష్కరించడం ద్వారా నివారించాలని కోరుతూ సిఐటియు కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం ఆదివారం 108 ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు చెక్కల రాజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలియజేస్తూ సిపిఎం జిల్లా కన్వీనర్ మోర్త రాజశేఖర్, ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, పౌరసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దూసర్లపూడి రమణరాజు, ఎఐటియుసి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు పెదిరెడ్ల సత్యనారాయణ మాట్లాడారు. ఐదేళ్ల నుండి 108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎంఎల్‌ఎలు, ఎంపీలు, ప్రతిపక్ష నాయకులను అనేకసార్లు కలిసి వినతి పత్రాలు అందించినా విజ్ఞాపనలు చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని, విధిలేని పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వమే కారణమని తెలిపారు. 100 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నప్పుడు దళారులను ఎందుకు నియమిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం మారినప్పుడల్లా దళారులను మార్చడం వల్ల 108 ఉద్యోగులు రూ.లక్షలు నష్టపోతున్నారని, తెలిపారు. ఏ ఒక్క దళారీ గ్రాట్యుటీ, పెండింగ్ వేతనాలు, పిఎఫ్ బకాయిలు, ఆర్జిత సెలవులు ఉద్యోగులకు చెల్లించకుండా ఎగ్గొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల ప్రకారం 8 గంటలు పని చేయాల్సిన ఉద్యోగుల చేత, రోజుకు 12 గంటల చొప్పున నెలకు 80 గంటలు అదనంగా పనిచేయిస్తూ ఎటువంటి అదనపు వేతనం చెల్లించకుండా దళారులు చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తున్నా కార్మికశాఖ, ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. 3 నెలలకు ఒకసారి చేయాల్సిన వాహనాల ఎఫ్ ఇన్‌స్పెక్షన్ చేయించుకుండా, అత్యవసర మందులు అందుబాటులో ఉంచకుండా, చిన్న మరమ్మతులను సైతం చేయించకుండా అంబులెన్సుల ఖర్చులను తగ్గించుకుని కార్పొరేట్ కంపెనీలు ప్రజాధనాన్ని దోచుకుంటున్నాయని విమర్శించారు. కాలం చెల్లిన వాహనాలతో ప్రజలకు మెరుగైన సర్వీసులు ఎలా అందించగలరని ప్రశ్నించారు. తక్షణం 108 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, 108 అంబులెన్స్ వ్యవస్థను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో 108 ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వాలని, ప్రమాదాలలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, కాంట్రాక్టర్ల నుండి గ్రాట్యుటీ, బకాయి వేతనాలు తక్షణం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం 108 ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండ్ర జయరాం వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కెఎంఎంఆర్.ప్రసాద్, వర్మ, 108 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు త్రిమూర్తులు, శ్రీకాంత్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నర్ల ఈశ్వరి, వి.ఆ యానిమేటర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు కందా గంగాభవాని, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కావలి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాబీ, ఎఐసిసిటియు జిల్లా నాయకులు నరసరాజు, 108 ఉద్యోగులు వరప్రసాద్, దుర్గాప్రసాద్, ఈశ్వరరావు, లక్ష్మణ్, అన్నవరం, శేఖర్, పద్మ సురేష్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

ప్రజాశక్తి - సామర్లకోట

విద్యుత్ సబ్ స్టేషన్ ఆర్‌డిఎస్‌ఎస్ పనుల్లో భాగంగా కొత్త లైన్ నిర్మాణం కోసం సోమవారం ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎవిఎన్‌డిఎస్ ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సామర్లకోట నుంచి వచ్చే 11 కెవి, తహశీల్దారు ఆఫీస్ ఫీడర్‌లో విద్యుత్ అంతరాయం కోటపేట, పాత తహశీల్దారు ఆఫీసు, కొత్తపేట, పెద్దబజార్, బలుసులపేట, మార్కెట్, పెన్షన్ లైన్, ప్రభుత్వ ఆసుపత్రి, ఇందిరా కాలనీ, నీలమ్మ చెరువు, ఇస్మాయిల్ నగర్, కుమ్మరవీధి, సంగీతరావు పేట, మెహర్ కాంప్లెక్, పోస్ట్ ఆఫీస్ ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని తహశీల్దారు కెవివి. సత్యనారాయణ తెలిపారు. శనివారం నుంచి గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో 20 వార్డులకు 18 బూత్ కేంద్రాల వద్ద ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకోలేని వారికోసం కొత్తగా ప్రజలందరికీ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని దగ్గరలోని బూత్ దగ్గరికి వెళ్లి ఓటును నమోదు చేసుకోవచ్చని తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



కథతో జీవితం, సాహిత్యానికి అనుబంధం

ప్రజాశక్తి-కాకినాడ

కథ చరిత్రకు, జీవితానికి, సాహిత్యానికి అనుబంధం వంటిదని ఐడియల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ (ఎ) సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ పి.చిరంజీవిని కుమారి అన్నారు. స్థానిక సామర్లకోట రోడ్డులోని ఐడియల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో రచయితల సంఘం ఆధ్వర్యాన కథ -ఏమిటి-ఎందుకు-ఎలా అనే అంశంపై సమాలోచన నిర్వహించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు డాక్టర్ పి.చిరంజీవినీ కుమారి మాట్లాడుతూ కథ అనేది చరిత్రకు, జీవితానికి, సాహిత్యానికి అనుబంధం వంటిదని పేర్కొన్నారు. మనిషి పుట్టగానే కథ వచ్చిందన్నారు. బాల సాహిత్యం నుంచి అద్భుతమైన కథలు వచ్చాయని పేర్కొన్నారు. నండూరి రాజగోపాల్ మాట్లాడుతూ పెద్దల నుండి విన్నదే కథ అని, అది జీవితంలో ఒక భాగం అయిందని పేర్కొన్నారు. కథ ఎలా అనే అంశంపై జరిగిన సమావేశంలో డాక్టర్ వాడ్రేవు వీరలక్ష్మి మాట్లాడారు. వర్ణనలో సంభాషణలో కథ చెప్పడంలో లోతైన పరిజ్ఞానం ఉండాలని పేర్కొన్నారు. ప్రఖ్యాత కథా రచయిత మహమ్మద్ ఖదీర్ బాబు మాట్లాడుతూ కథ అనేది తెలుగు వస్తే జీవితం వస్తుందని స్త్రీల సమస్యలపై ఎన్నో కథలు వచ్చాయని అన్నారు. అవధానులు మణి బాబు ఆహ్వానం పలకగా విద్యార్థినులు దేశభక్తి గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో కాశీభట్ల సత్యనారాయణ, గొట్టుముక్కల వెంకట నరసింహ శాస్త్రి, డాక్టర్ కాళ్లకూరి శైలజ, డాక్టర్ టి.విశ్వనాథరావు, ఇంద్రగంటి సత్యనారాయణ, పెండ్యాల కామేశ్వరరావు, అద్దేపల్లి జ్యోతి, డాక్టర్ ఎంవి.భరత లక్ష్మి, మేక మన్మథరావు, డాక్టర్ చల్లా రవికుమార్, కృష్ణ గౌరీ నాయుడు, డాక్టర్ గజరాజు సీతారామస్వామి, జివి.కృష్ణంరాజు, జివికె.వర్మ, డాక్టర్ టి.సత్యనారాయణ, డాక్టర్ శిరీష, సీతారామరాజు, చింతపల్లి సుబ్బారావు, డాక్టర్ జి స్టీవెన్ రాజు, వి.నాగేశ్వరరావు, డి.విశ్వనాథరాజు, కుమారి కెటిఎన్ జ్యోతి, నిట్ల ఇందిర, డాక్టర్ అబ్బాయి పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న చిరంజీవినీ కుమారి

31వ రోజుకు క్లాప్ డ్రైవర్ల ఆందోళన

ప్రజాశక్తి-కాకినాడ

క్లాప్ డ్రైవర్లు నిర్వహిస్తున్న ఆందోళన ఆదివారం నాటికి 31 రోజులు పూర్తయింది. ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ మాట్లాడారు. మూడు నెలల నుంచి క్లాప్ వాహన డ్రైవర్లకు జీతాలు లేక కుటుంబాలను పస్తులతో గడుపుతున్నారని, అయినా మున్సిపల్ అధికారుల్లో ఏమాత్రం చలనం లేకపోవడం చాలా దారుణం అన్నారు. 31 రోజుల నుంచి మున్సిపల్ ఆఫీసు ముందే ఆందోళన చేస్తుంటే మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సమస్య అంటూ వచ్చిన వారికి వెంటనే పరిష్కారం చేస్తామని ప్రగల్భాలు పలకడం కాదని వాస్తవ రూపంలో సమస్యని 31 రోజుల నుంచి ఆఫీస్ ఎదుటే తమ నిరసన తెలియజేస్తున్న క్లాస్ వాహన డ్రైవర్ల సమస్యలు మున్సిపల్ కమిషనర్‌కు ఎందుకు కనిపించడం లేదన్నారు. జీతాల కోసం రూ.30 లక్షలు పంపామని చెప్పి మూడు వారాలు అవుతున్నా నేటికీ ఒక్క పైసా కూడా కార్మికులు ఖాతాలో పడకుండా ఉంటే అధికారులు పంపిన డబ్బు ఎక్కడికి పంపారో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని ప్రశ్నించారు. జీతాలు వేయించడంలో మున్సిపల్ అధికారులు గనక చర్యలు తీసుకోకపోతే ఈ ఆందోళన తీవ్ర స్థాయికి తీసుకువెళ్లడానికి కార్యాచరణ రూపొందించామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, ఇస్మాయిల్, దుర్గాప్రసాద్, వెంకటేష్, శివ, కుమార్, దుర్గ బాబు, శివ శ్రీను, రమణ పాల్గొన్నారు.

ఆందోళన కొనసాగిస్తున్న క్లాప్ వాహన డ్రైవర్లు

రాజ్యాంగం, హక్కులు, పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-కాకినాడ

26 నవంబర్ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రాగం పేటలోని అల్ ఫలా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీలో భారత రాజ్యాంగం-హక్కులు-పరిరక్షణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా అధ్యక్షుడు ఎండి.హలీమ్ మాట్లాడారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం చాలా ఉత్కృష్టమైనదని, అన్ని మతాల వారూ ఆచరించే ధార్మిక గ్రంథాల కంటే కూడా గొప్పదని తెలిపారు. అన్ని మతాల వారూ శాంతియుత జీవితం గడిపే విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించారని కొనియాడారు. భారత రాజ్యాంగం అమలులో ఉన్నంత కాలం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని తెలిపారు. ఎంపిజె రాష్ట్ర సభ్యులు హుస్సేన్ రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను వివరించారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇమామ్ మోహియుద్దీన్ ఎంపిజె చేస్తున్న సవా కార్యక్రమాలను వివరించారు. భారత రాజ్యాంగంలో హక్కులను గురించి ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ఎజి.అన్సార్ ఆలీ వివరించారు. ముఖ్య అతిథి, ప్రముఖ న్యాయవాది సయ్యద్ సాలార్ భారత రాజ్యాంగం అవతరణ, దాని అమలు గురించి పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం న్యాయవాది సాలార్‌ను ఎంపిజె సభ్యులు ఘనంగా సత్కరించారు. చివరగా కాకినాడ జిల్లా అధ్యకులు ఎండి హలీమ్ భారత రాజ్యాంగ ప్రవేశికతో ప్రతిజ్ఞ చేయించారు.

న్యాయవాది సాలార్‌ను సత్కరిస్తున్న ఎపిజె సభ్యులు



చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ పంతం నానాజీ

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి -కరప

కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మాగాపు రాంబాబు, పెంకే సత్యంబాబు, చింత సత్యనారాయణ కుటుంబ సభ్యులకు రూ.3,87,187 అందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 29 మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారని, ప్రస్తుతం 8 మందికి సాయం అందించామని తెలిపారు. వారం రోజుల్లో మరో 14 మందికి సాయం అందుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ఈ సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం తరఫున కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భోగిరెడ్డి కొండబాబు, హరినాథ్, భోగిరెడ్డి గంగాధర్, కరెడ్ల గోవిందు పాల్గొన్నారు.

ముగిసిన కార్మికుల క్రీడా పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పోటీల్లో గెలుపొందిన విజేతలు

స్థానిక ఎడిబి రోడ్డు పరిధిలోని పరిశ్రమల కార్మికులకు స్థానిక మహారాణి కళాశాలలో నిర్వహించిన ఇండస్ట్రీస్ స్పోర్ట్స్ మీట్-2024 ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ పోటీల్లో క్రికెట్ విన్నర్స్ రాక్ సిరామిక్స్ ఇండియా, రన్నర్స్ అపెక్స్ ఫ్రోజన్ ఫుడ్స్ లిమిటెడ్, షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ విన్నర్స్ రాక్ సిరామిక్స్, రన్నర్స్ నెక్కంటి సీఫుడ్స్, షటిల్ సింగిల్స్ విన్నర్స్ అపెక్స్ ఫ్రోజన్ ఫుడ్స్, రన్నర్స్ నెక్కంటి సీఫుడ్స్, చెస్ విన్నర్స్ పట్టాభి అగ్రో ఫుడ్స్, రన్నర్స్ శ్రీ గిరిజ అల్లోయ్ పవర్ ఇండియా లిమిటెడ్ సంస్థల క్రీడాకారులు గెలుపొందారు. బహుమతి ప్రధానోత్సవ సభలో విజేతలందరికీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయి, కరస్పాండెంట్ జాస్తి రమేష్, ఫిజిక్స్ లెక్చరర్ ఎ.సత్యనారాయణమూర్తి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాక్ సిరామిక్స్ నుంచి టి.నీరజ్ కుమార్, డాక్టర్ వివివి.శేషగిరిరావు, వినోద్, చెల్లదురై, పి.బాలాజీ, విజిఎస్.కుమార్, దేవి సీ ఫుడ్స్ నుంచి రవీంద్రనాథ్, సత్యనారాయణ, అనిల్, పతంజలి ఫుడ్స్ నుంచి హెచ్‌ఆర్.శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, గిరిజా పవర్ నుండి వెంకటేశ్వరరావు, రవి, సురేష్, ఎస్ఎస్.రావు, నెక్కంటి సీ ఫుడ్స్ నుండి గోపీచంద్, అచ్యుత్, పట్టాభి అగ్రో నుంచి గాంధీ, ప్రసాద్, మణికంఠ, అపెక్స్ నుండి రవీంద్ర, లక్ష్మణ్, ఎలైట్ నుంచి కృష్ణ, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ అదానీని వెంటనే అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

సోలార్ విద్యుత్ పేరుతో అవినీతికి పాల్పడిన గౌతమ్ ఆదానీని వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన చేపట్టారు. పార్టీ మండల కార్యదర్శి డి.క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక నేరగాడుగా అదానీ మారిపోయాడన్నారు. అమెరికాలో అదానీ మీద, ఆయన కంపెనీకి చెందిన ఏడుగురు మీద అరెస్టు వారంటు జారీ చేశారంటే వీరి నేర పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు, దేశ ప్రధాని మోడీని వెంటేసుకుని ప్రపంచంలో అన్ని దేశాలూ తిరిగి భారతదేశ పరువు తీశారన్నారు. గతంలో హిండెన్‌బర్గ్ అదానీ అవినీతిపై నివేదికల విషయంలో కేంద్ర ప్రభుత్వం నోరు మెదపకపోవడం అన్యాయమన్నారు. దేశంలో విమానాశ్రయాలు, ఓడరేవులు, రైల్వేలు అదానీకి కట్టబెడుతున్నారన్నారు. సోలార్ విద్యుత్ పేరుతో అదానీ అవినీతి సామ్రాజ్యానికి పూనుకున్నారన్నారు. సౌర విద్యుత్తు ఒప్పందం పేరుతో రూ.1,750 కోట్లు గత వైసిపి ప్రభుత్వంలో పెద్దలకు ముడుపులు కట్టబెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్, కూనిరెడ్డి అప్పన్న, నెక్కల నరసింహమూర్తి, డి.కృష్ణ, ఆర్.వీర్రాజు, సుబ్బలక్ష్మి, సిరపరపు మరిడియ్య, అరుణ్, తాడిశెట్టి గంగ, అమృత, డి.శ్రీనివాస్, మణికంఠ, బుడతా రవీంద్ర, జగదీష్, కూనిరెడ్డి అరుణ, చల్లా విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి -కరప

విద్యార్థులతో మాట్లాడుతున్న కార్యదర్శి సునీల్

ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండి రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలని వాకాడ గ్రామ కార్యదర్శి పి.సునీల్ అన్నారు. ఆదివారం రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్లమూరి శ్రీరామారావు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సునీల్, హెచ్‌ఎం, విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 5వ తరగతి విద్యార్థులు సబ్ జూనియర్స్‌గా, 6, 7, 8 తరగతుల వారు జూనియర్స్‌గా, 9, 10 ఇంటర్ విద్యార్థులు సీనియర్స్‌గా క్విజ్, డ్రాయింగ్, ఎలక్యూషన్ పోటీలు నిర్వహించారు. రెండు గ్రామాల నుండి 48 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రైజులు 26న సాయంత్రం 4 గంటలకు పాఠశాల వేదిక వద్ద ఇస్తామని తెలిపారు.

నేరాలు ఘోరాలు

డీజిల్ తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

యానాం నుంచి అక్రమంగా డీజిల్ తరలిస్తున్న ఒక ఆటోను సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమలాపురానికి చెందిన కుడిపూడి నరేష్, కేతా శ్రీనివాస్ తన ఆటోలో యానాం నుంచి రూ.80 వేలు విలువ గల వెయ్యి లీటర్ల టిన్నుల్లో అక్రమ డీజల్ తరలిస్తున్నారు.నగర పంచాయతీ పరిధిలోని కొండాలమ్మ చింత సమీపంలో ఆదివారం పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా వీరు పట్టుబడ్డారు. దీంతో డీజిల్ తరలిస్తున్న ఆటోను సీజ్ చేసి డీజిల్ స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.జ్వాలా సాగర్ తెలిపారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జి.రాగంపేటలో ఆదివారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కెవివిడి.అర్జునరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ పి.చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారన్నారు.

బస్సును ఢీకొన్న కారు

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని మల్లేపల్లిలో ఆదివారం బస్సును కారు ఢీకొన్న సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. ఒక ప్రైవేట్ బస్సు మల్లేపల్లి డివైడర్ వద్ద యూటర్న్ తిరుగుతుండగా దివాన్ చెరువు నుండి అన్నవరం వెళుతున్న కారు బస్సును ఢీ కొంది. కారులో ప్రయాణిస్తున్న నలుగురు ఉండగా ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. హైవే అంబులెన్స్‌లో హాస్పిటల్‌కు తరలించారు. రోడ్డుకు అడ్డంగా బస్సు నిలిచి పోవడంతో అధిక సమయం జాతీయ రహదారిపై ఇరు వైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీస్‌లు ట్రాఫిక్‌ని క్లియర్ చేశారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - గోపాలపురం

మనస్తాపానికి గురై వివాహిత ఫ్యాన్‌కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన గోపవరం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోపవరం గ్రామానికి చెందిన అన్నెం వీరహారిక (20)కు రెండేళ్ల క్రితం తన మేనమామ కుమారుడితో ప్రేమ వివాహం జరిగింది. ఆమెకు ఏడాది వయస్సున్న కుమార్తె ఉంది. వీరి వివాహం జరిగినప్పటి నుంచి తల్లిదండ్రులు చూసేందుకు కూడా రాకపోవడంతో మనస్తాపానికి గురైంది. ఈ నేపథ్యంలో శనివారం ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె తల్లి పేరం దుర్గ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ కేసు నమోదు చేశారు. తహశీల్దార్ సిహెచ్.విద్యాపతి సమక్షంలో పంచనామా నిర్వహించారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

దివ్య ఆత్మహత్యపై డిఎస్‌పి దర్యాప్తు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

ఈ నెల 13న భర్త, అత్తమామల అదనపు కట్నం వేధింపులతో దుర్గాడలో రైలు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న తొగరు దివ్య కేసును తుని రైల్వే పోలీసుల నుంచి గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. దీంతో గొల్లప్రోలు ఎస్ఐ పి.రామకృష్ణ కేసు నమోదు చేశారు. కాకినాడ డిఎస్‌పి రఘువీర్ దర్యాప్తు చేస్తున్నారు. దీంతో ఆదివారం ఆత్మహత్యా ప్రాంతాఇన్న డిఎస్‌పి పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

పోలేకుర్రు, పి.మల్లవరం రహదారిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు, కోరంగి పోలీసులు తెలిపిన వివరాల మేరకు పోలేకుర్రు గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ బైకుపై పి.మల్లవరం వెళ్లి తిరిగివస్తుండగా పోలేరమ్మ ఆలయ సమీపంలో తోటపేట గ్రామానికి చెందిన కొంకే సాయి సిద్ధార్థ బైకుపై వేగంగా వచ్చి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో శ్రవణ్ కుమార్ తల, మొహం, కాలిపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన తాళ్లరేవు సిహెచ్‌సికి తరలించి, ప్రాథమిక చికిత్స అనంతరం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోడిపందేలు ఆడుతున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సాగిపాడు గ్రామ సమీపంలో కోడిపందేల స్థావరంపై ఆదివారం దాడులు నిర్వహించి నలుగురుని అరెస్టు చేశామని ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. రెండు కోడిపుంజులు, రెండు కోడి కత్తులు, రూ.3,409 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు చేపడితే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

300 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

నాగులపల్లిలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు నాగులపల్లి సర్పంచ్ ఒడిశెట్టి గౌరీ రాజేశ్వరి నారాయణరెడ్డి తెలిపారు. కిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 50 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించినట్లు తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి కాకినాడలో ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న కంటి వైద్యులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

యానాం వార్తలు

చిన్నారులతో ఎంఎల్‌సి త్రిమూర్తులు, ఎంఎల్ఎ అశోక్

ఘనంగా కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి-యానాం

యానాం తెలగా (కాపు) అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో కాపు కార్తీక వన సమారాధన ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంఘం ప్రెసిడెంట్ కాటంశెట్టి వెంకట రామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్తీక వనసమారాధనలో యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాటంశెట్టి రామ్మూర్తి దంపతులు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సామూహిక సహ పంక్తి వన భోజనాలు చేశారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. విజేతలకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

మరిడమ్మ ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ ఆలయంలో ఆదివారం యాత్రికులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి కె.విజయలక్ష్మి మాట్లాడుతూ ఈరోజు సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారన్నారు. ఈ అన్నదాన వితరణ అనకాపల్లి కి చెందిన మడపల శ్రీనివాసు, పద్మజ దంపతులు సమకూర్చారన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఆలయ ఆసాదులు, అర్చకులు, వేద పండితులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారన్నారు.

పోలీసు సిబ్బందికి పాలనా శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఉత్తర్వుల మేరకు స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆదివారం సబ్ డివిజన్ పరిధిలోని 12 పోలీస్ స్టేషన్లకు చెందిన రైటర్స్, క్రైమ్ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. డిఎస్‌పి శ్రీహరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణా తరగతులలో గ్రామస్థాయిలో జరిగే చిన్న చిన్న ఫిర్యాదులకు సంబంధించిన కేసులు విచారణలు చేయడం, వాంగ్మూలం నమోదు చేయడం, రికార్డుల నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ పొందడం వల్ల కేసుల దర్యాప్తు అధికారికి శాస్త్రీయంగా సహాయ సహకారాలు అందించేందుకు తోడ్పడుతుందన్నారు.

లయన్స్ ఆధ్వర్యాన వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

స్థానిక ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో ఏలేశ్వరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సుగర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ సుగర్ వైద్య నిపుణులు డాక్టర్ విజయ్ కుమార్ రోగులకు వైద్య సేవలు అందించారు. రోగులకు రక్త పరీక్షలు నిర్వహించారు. సుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందజేయడంతో పాటు వ్యాధిగ్రస్తులు తీసుకోవాలిస్న జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎడివి.ప్రసాద్, ఊర రాజబాబు, తూమురౌతు గురవయ్య, దత్తుడు, ఉడతల రమణారావు ఉన్నారు.

అన్నవరానికి 3,500 మంది పాదయాత్ర

ప్రజాశక్తి-గొల్లప్రోలు

ఆదివారం కార్తీకమాసం సందర్భంగా గొల్లప్రోలు నుంచి అన్నవరం సత్యదేవుని ఆలయానికి 3500 మంది యాత్రికులు మహా పాదయాత్రగా వెళ్లి సత్యనారాయణ స్వామిని దర్శనం చేసుకున్నారు. జనసేన పార్ట నాయకులు మామిడాల సూరిబాబు, అక్కిరెడ్డి శ్రీనివాస్ యాత్రికులకు ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం భోజనాలు అన్నవరంలో సాయి ప్రియ సేవాసమితి వ్యవస్థాపకులు జ్యోతుల శ్రీనివాస్ ఏర్పాటు చేశారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-గండేపల్లి

జాతీయ రహదారిపై దాబాలు, హోటల్స్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరిరాజు హెచ్చరించారు. శనివారం అర్ధరాత్రి ఆయన జగ్గంపేట సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, హోటల్స్ వద్ద మద్యం సేవించినా, ఎటువంటి మద్యం అమ్మకాలు చేసినా చర్యలు తప్పవన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా హోటల్స్ వద్ద వాహనాలను సక్రమంగా నిలుపుదల చేయించవలసిన బాధ్యత హోటల్ యాజమాన్యాలదేనని ఆయన తెలిపారు. హోటల్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరస్తులను గుర్తించేందుకు అవసరం అవుతుందని తెలిపారు.

మరిడమ్మ అమ్మవారికి సారె సమర్పణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారికి ఆదివారం స్థానిక బస్ కాంప్లెక్స్ వద్ద ఉన్న సిద్ధి వినాయక షిరిడీ సాయిబాబా ఆలయం తరపున యాత్రికులు, మహిళలు ఊరేంపుగా వచ్చి సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆసాదులు, వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనాలతో సారె తీసుకువచ్చిన వారికి కుంకుమ, గాజులు పంపిణీ చేశారు.

శ్రామికులకు అండగా ఈ శ్రమ్

అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వలీ



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఈ శ్రమ్ ద్వారా ప్రతీ ఒక్క శ్రామికుడికి ఎంతో మేలు కలుగనుంది. అసంఘటిత రంగ కార్మికులకు ప్రత్యేకంగా ఈశ్రమ్ పథకం గత 2021 ఆగస్టు 26న ప్రారంభమైంది. ఈ పథకంలో చేరితే అనేక ప్రయోజనాలున్నాయని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బిఎస్ఎం వల్లి తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యాన ఈ శ్రమ్ నమోదు కోసం ఇటీవల జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో పలు చోట్ల అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహించారు.

ఈ శ్రమ్ నమోదుకు అవగాహన కార్యక్రమాలు

ఈ శ్రమ్ నమోదుతో అసంఘటిత రంగంలోని ప్రతి ఒక్క శ్రామికునికీ మేలు జరుగుతుంది. ఈ నమోదుతో కార్మికులను గుర్తించి వారికి ఉపాధి కల్పించేందుకు ఈ శ్రమ్ చక్కగా ఉపయోగపడుతుంది. ఈ నేపథ్యంలో పలు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాము. కార్మికులు ఈశ్రమ్ ద్వారా పేర్లను నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలి. ఈశ్రమ్ వెబ్‌పోర్టల్‌లో నమోదు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. నేషనల్‌డాటాబేస్ ఆఫ్ అన్ రికగ్నైజ్డ్ వర్కర్స్‌ను ఈశ్రమ్ ద్వారా నమోదు జరుగుతోంది.

రూ. 2 లక్షల ఉచిత బీమా..

ఈ శ్రమ్‌లో చేరిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వపరంగా అనేక ప్రయోజనాలు కల్పిస్తున్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందినా, శాశ్వతంగా అంగవైకల్యం కలిగిన వారికి రూ.2 లక్షల బీమా, పాక్షిక అంగవైకల్యం కలిగితే రూ.1 లక్ష బీమా ఉచితంగా అందిస్తూనే ఇతర ప్రయోజనాలు కల్పిస్తారు. ఈశ్రమ్ పోర్టల్‌లో చేరిన ప్రతి అసంఘటిత కార్మికునికీ 12 అంకెలు గల ప్రత్యేక గుర్తింపు కార్డు (యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నెంబరు) ఇస్తారు. ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్నిరకాల సహాయం, సామాజిక భద్రత పథకాలు, సంక్షేమ పథకాలు అందుతాయి. అర్హులైన వారందరూ నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం

ఉచితంగానే నమోదు ప్రక్రియ..

ఈ శ్రమ్ పథకంలో చేరేందుకు ఎలాంటి ఫీజు లేదు. ఉచితంగా కార్మికులు చేరవచ్చు. పేర్లు నమోదు చేసుకునేందుకు కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం కల్పించాయి. ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా 3,20,855 మంది కార్మికులు ఈ శ్రమ్‌లో నమోదు చేయించుకున్నారు. అసంఘటిత కార్మికులందరినీ ఈశ్రమ్‌లో నమోదు చేయించడమే లక్ష్యంగా కార్మిక సంక్షేమ శాఖ అధికారులు పని చేస్తున్నారు. అసంఘటిత రంగంలో కార్మికులై ఉండి 16 నుంచి 59 ఏళ్ల వయస్సు లోపు వారు ఇందులో చేరవచ్చు. ఆదాయ పన్ను చెల్లించే వారు, ఇపిఎఫ్, ఇఎస్ఐ సదుపాయాలున్న వారు అనర్హులు.

మీసేవా, సీఎస్‌సి కేంద్రాల్లోనూ నమోదు..

అర్హులైన అసంఘటిత కార్మికులు అందరూ తమ ఆధార్ కార్డు నకలు, బ్యాంకు అకౌంట్ నెంటరు, సెల్ ఫోన్ నెంబరు వివరములతో సమీపములోని గ్రామ/వార్డు సచివాలయాలు, సిఎస్‌సి సెంటర్‌లలో లేదా ఈ శ్రమ్ అధికారిక పోర్టల్‌లో ఉచితంగా సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం ఉంది. వెంటనే యాప్ యుఎఎన్‌తో కూడిన ఈశ్రమ్ కార్డును జారీచేస్తారు. ఆధార్‌తో లింక్ అై ఉన్న ఫోన్ నెంబరు, బ్యాంకు అకౌంటు వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. యుఎఎన్ ఉన్న ప్రతి ఒక్కరికీ పిఎంఎస్‌బిఐ పథకం కింద రూ.2 లక్షలు, అంగవైకల్యం బీమా ఉచితంగా అందజేస్తారు. ఎలాంటి వివరాలు అవసరమైనా, లేదా అనుమానాలను నివత్తి చేసుకునేందుకు సంబంధిత కార్మిక శాఖ కార్యాలయంలో సంప్రదించాలి.

ఈ శ్రమ్‌ను కార్మికులకు ఒక వరం..

ఈశ్రమ్ కార్యక్రమం శ్రామికులకు ఒక వరం లాంటిది. ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలి. అనేక ప్రయోజనాలున్న ఈశ్రమ్ పథకం అసంఘటిత రంగ కార్మికుల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టారు. అన్ని రంగాల కామన్ సెంటర్లలోనూ ఈశ్రమ్‌లో పేర్లు, వివరాలు నమోదు చేస్తారు. ఈశ్రమ్ కార్డు పొందితే ప్రభుత్వం అందించే అన్ని రకాల ప్రయోజనాలు చేకూరే అవకాశాలున్నాయి.

మహా ధర్నా జయప్రదానికి ప్రచారం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కాకినాడలో సోమవారం నిర్వహించే రైతు, కార్మిక, దళిత, చేతి వృత్తుల మహా ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం సిఐటియు నాయకులు గుర్రాల అప్పారెడ్డి, కాళ్ల నాగేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా ఆదివారం రమణక్కపేటలో రైతులకు కరపత్రాలను అందజేశారు. గ్రామంలో పర్యటించి రైతులు, కౌలు రైతులను కలిశారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను నాయకులకు వివరించారు. ధాన్యానికి మద్దతు ధర రావడం లేదని, కొనుగోలు కేంద్రాలు ఎక్కడున్నాయో కూడా తెలియదని, గోనె సంచులు లేవని, ప్రభుత్వ అధికారులు ఎవరూ కనబడడం లేదని రైతులు ఆవేదన చెందారు. గతంలో వచ్చిన ఏలేరు వరదల వల్ల గ్రామంలో పంట పొలాలు అన్నీ మునిగిపోయాయని, దీంతో దిగుబడి బాగా తగ్గిందని తెలిపారు. కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. కౌలు రైతులు మరీ తీవ్రంగా నష్టపోయారని ఆవేదన చెందారు. నేటికీ పెదఏరుకు పడ్డ గండ్లకు మరమ్మతులు చేయలేదని చంద్రబాబు ఇస్తానన్న అన్నదాత సుఖీభవ రూ.20,000 సాయం ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టుకోవడానికి కనీసం స్థలం కూడా లేదని కావున ప్రభుత్వం స్థలాలు ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కె.సూరిబాబు, రాము, సత్తిబాబు, కాళ్ల గోవిందు, నూకిరెడ్డి సుబ్బారావు రైతులు పాల్గొన్నారు.

రైతులకు కరపత్రాలు పంచుతున్న నాయకులు

మున్సిపాలిటీలకు పన్నులు చెల్లించని ప్రభుత్వాలు

ప్రజాశక్తి-కాకినాడ

మున్సిపల్ కార్పొరేషన్‌లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు చెల్లించడం లేదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. ప్రజల నివాస, వాణిజ్య భవనాల నుండి ప్రతి 6 నెలలకు ఇంటి పన్నులు వసూలు చేస్తున్న తీరుగా జాప్యం జరిగితే నూటికి రూ.రెండు అపరాధ రుసుముతో వసూలు చేస్తున్న రీతిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ భవనాల నుండి బకాయి పడిన రూ.కోట్ల మున్సిపల్ పన్ను వసూలు చేయాలని డిమాండ్ చేశారు. కాకినాడ నగర పాలక సంస్థకు కేంద్ర ప్రభుత్వ భవనాల నుండి ఆయా శాఖల ద్వారా రూ.12 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ భవనాల నుండి సంబంధిత శాఖల ద్వారా రూ.42 కోట్లు 22 ఏళ్లుగా బకాయి ఉన్నట్లు తెలిపారు. 2024-25 రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వ శాఖలకు నిధులు కేటాయించారని ఇదే తీరుగా 2002 నుండి ప్రతి ఏడాదీ ప్రభుత్వ బడ్జెట్‌లో ఉమ్మడి ఆంధ్రాకాలం నాటి నుండి కేటాయింపులు జరుగుతున్నా వాటిని విడుదల చేయడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రంచాయితీలకు ఇవ్వాల్సిన నిధులను ఇతర పనులకు మళ్ళించకుండా విడుదల చేసిన రీతిగా నగర పట్టణాల్లోని మున్సిపల్ కార్పొరేషన్ సంస్థలకు జమ చేయాల్సిన ప్రభుత్వ భవనాల మున్సిపల్ పన్ను బకాయిలను కనీసంగా విడతల వారీగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ వాహనాలకు రోడ్డు పన్ను, విద్యుత్ వాడకానికి కరెంటు బిల్లు, ప్రతి రూపాయికీ జిఎస్‌టి, భూమి పన్ను, గ్రంథాలయ సెస్సు, ఫోన్ బిల్లు, పోస్టల్ బిల్లు మున్నగు అన్ని పన్నులూ చెల్లిస్తున్నా కార్పొరేషన్‌కు మాత్రం ప్రభుత్వ శాఖల నుంచి ఆస్తి పన్నులు చెల్లించడం లేదన్నారు. తాగునీరు సరఫరా చేస్తున్నప్పటికీ నీటి పన్నులు చెల్లించడం లేదన్నారు. ప్రజలకు ఉచితంగా సేవ చేసే ప్రభుత్వ శాఖలకు ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా కొనుగోలు చేసే వస్తువుల మీద పన్ను రాబడి ద్వారా ఆయా శాఖలకు వార్షిక బడ్జెట్ కేటాయింపు వుండగా వాటిని విడుదల చేయకుండా స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ సంస్థలను ఆర్థికంగా నిర్వీర్యం చేయడం పద్ధతి కాదన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి ఇతర శాఖల నుండి రావాల్సిన బకాయిల గురించి కృషి చేయడం లేదన్నారు. కార్పొరేషన్ అధికారులు రెడ్ నోటీసులతో మున్సిపల్ చట్టం ప్రకారం జప్తు చేయడం ద్వారా బకాయిలు రాబట్టే చొరవ చేయడం లేదన్నారు. ఇంటిపన్నుల ఆదాయంతో జీతాలు పొందుతున్న కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వం నుండి బకాయిలు వసూలు చేయడంలో ముందడుగు వేయడం లేదన్నారు. ప్రజాహిత ప్రయోజనం ద్వారా హైకోర్టును ఆశ్రయించేందుకు సమావేశం పెడతామన్నారు.

కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఇటీవల రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన ఏలేశ్వరం వార్డ్ కౌన్సిలర్ మూది నారాయణస్వామిని ఆదివారం పట్టణ మార్కెట్ జట్టు యూనియన్ కార్మికులు సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మూది నారాయణస్వామి మాట్లాడుతూ తూర్పు కాపులను రాష్ట్ర ప్రభుత్వం బిసి-డిగా గుర్తించినా ఒబిసి సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో వేలాది మంది నిరుద్యోగ యువకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఒబిసి సర్టిఫికెట్లు నిలుపుదల చేయడం వల్ల కేంద్ర ప్రభుత్వ సంస్థలైన పోస్టల్, రైల్వే, ఎయిర్‌ఫోర్స్ వంటి సంస్థల్లో తూర్పు కాపులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో తూర్పు కాపులకు ఒబిసి సర్టిఫికెట్లు ఇస్తుండగా ఉభయ గోదావరి జిల్లాల్లో ఇవ్వక పోవడం అన్యాయం అన్నారు. ఈ విషయాన్ని తూర్పు కాపు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పాల్వంచ యశస్విని దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ జట్టు యూనియన్ నాయకులు తాండ్రోతు సత్తిబాబు, గెద్ద రాము, కంచుబోయిన నాగేశ్వరరావు, గొల్లపల్లి బాబూరావు, కంది సత్తిబాబు, నోమ్ము రాజు, గెద్ద వెంకన్న ఉన్నారు.

నారాయణ స్వామిని సత్కరిస్తున్న కార్మికులు, యూనియన్ నాయకులు

పలుచోట్ల కార్తీక వనసమారాధనలు

పలుచోట్ల ఆదివారం కార్తీక వనభోజనాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

తాళ్లరేవు బైపాస్ నేరెళ్లమ్మ గుడి వద్ద నిర్వహించిన శెట్టిబలిజ కార్తీక వన సమారాధనలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ముమ్మిడివరం ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ మాట్లాడారు. అతిథులను నిర్వాహకులు దుస్సాలువ, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. తాళ్లరేవు బైపాస్‌లో గుండా బత్తుల వారి స్థలంలో నిర్వహించిన కాపు తెలగా అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీకవన సమారాధనలో చిన్నారులకు పలు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కోరంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా నిర్వహించిన కమ్మ కార్తీక వన సమారాధన ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది.

పెద్దాపురంలో కార్తీక వనభోజనాల్లో పాల్గొన్న ఎంఎల్ఎ చినరాజప్ప

రౌతులపూడి మండలంలోని బలరామపురంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో వన సమారాధన ఘనంగా నిర్వహించారు, అనంతరం యుటిఎఫ్ మహాసభ నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, ఎన్నికల అధికారిగా టి.సత్తిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ చేపడుతున్న ఉద్యమాలను ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కృషిని వివరించారు. రౌతులపూడి మండలం నూతన కమిటీ అధ్యక్షునిగా కొరుప్రోలు హరిబాబు, ప్రధాన కార్యదర్శిగా అచ్చిరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించారు. వీరిని యుటిఎఫ్ సభ్యులు ఉపాధ్యాయులు అభినందించారు. వన సమారాధనకు ఉపాధ్యాయ కుటుంబ సభ్యులు అంతా హాజరై సందడి చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఆర్‌విఆర్.మూర్తి, కొరుప్రోలు నాగరాజు, బి.తాతబాబు, ఎర్ర శ్రీను ఉన్నారు.

గండేపల్లి నాగిరెడ్డి సిస్టర్ గ్రూప్ సభ్యులు మారేడుమిల్లిలోని జలతరంగిణి, సీతపల్లి జలాశయాల్లో విహరించి ఆనందంగా గడిపారు.



తాళ్లరేవులో మంత్రి సుభాష్‌కు జ్ఞాపిక అందిస్తున్న నిర్వాహకులు

ఈ సందర్భంగా జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత ఆదిత్య యూనివర్సిటీ మీడియా మేనేజర్ తోటకూర గంగాధర్ మాట్లాడారు. ఇటువంటి యాత్రల ద్వారా కుటుంబాల మధ్య సత్సంబంధాలు బందుత్వాల మధ్య మరింత దఢంగా ఆనందంగా ఉంటాయని అన్నారు. తోట సూరిబాబు, అమ్మాజీ, తోటకూర గంగాధర్, దుర్గాలక్ష్మి, బావిశెట్టి అప్పారావు, సూర్యకుమారి, తరిగొప్పుల దుర్గాప్రసాద్, విజయలక్ష్మి, ఎన్.వీరభద్రరావు, వీరలక్ష్మి పాల్గొన్నారు.

పెద్దాపురం స్థానిక బ్యాంకు కాలనీలో కాపు వనసమారాధన ఘనంగా నిర్వహించారు. తెలగా అభ్యుదయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పసుపులేటి సాయిబాబా, అడపా నాని పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, వంగా గీత, జ్యోతుల నవీన్, తోట నాయుడు, తుమ్మలపల్లి రమేష్, తోట రామ్‌జీ పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No.297/2024
Between:
Indian Bank being represented by It's Assistant General Manager, Main Branch.Main Road, Innespeta, Rajamahendravaram ...Plaintiff
AND
1) M/s. Sai Srinivas Agencies rep by its proprietor Koppisetty Satya Srinivas, Son of Veera Venkata Satyanarayana, age years, D No.36-16-21, Near Manikanta Lab, Stadium RoadRajamahendravaram - 533 101.
2) Sri Koppisetty Satya Srinivas, Son of Veera Venkata Satyanarayana, aged years,D No.36-16-21, Near Manikanta Lab, Stadium Road Rajamahendravaram - 533 101 ...Defendants
పై నంబరు దావాలో 1,2 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.03-12-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి బి.వి.రమణరావు
24-11-2024 అడ్వకేట్,రాజమండ్రి

BEFORE THE STATE CONSUMER DISPUTE REDRESSAL COMMISSION OF ANDHRA PRADESH AT VIJAYAWADA
FIRST APPEAL No: 610 OF 2024
Between:
1. M/s. Aditya Builders, Represented by its Managing Partner, Mällisetti Sekhar Kumar,
2. Mallisetti Sekhar Kumar, S/o. Late Satyanarayana Kumar,
....Appellant/Opposite Party
Vs
Nadiminti Surya Seshalaxmi
....Respondents/Complainant
RESPONDENT ADDRESS:
Nadiminti Surya Seshalaxmi, W/o. late Agnihotrisastry, age 70 years, Hindu, Housewife, D. No. 8-13/3-7/2, Pratapnagar, Shirdisai street, Kakinada-4, E.G. District.
The above Appeal is filed by Appellant before the Hon'ble AP State. Consumer Disputes Redresal Commission at Vijayawada against Respondent/complainant. The Appeal is posted for your appearance of Respondent on 30-12-2024 at 10.30 AM. Respondent is advised to appear in person or with his Advocate for objections if any in the Appeal, failing which the Hon'ble State Commission may be pass appropriate order against you. This notice is issued according to the Orders of this Hon'ble State Commission on 13-11-2024.
DATE OF ADJOURNMENT: 30/12/2024, AT: 10.30 AM
JU BHASKRAM,
Y S V PRATAP,
SPR KUMAR, RM VRR
(AP/2752/2007)
RAO & RAO ASSOCIATES,
ADVOCATES, VIJAYAWADA.
8500014509